మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 28.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 123 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

సోమవారం, సూర్యోదయం: 6-13, సూర్యాస్తమయం: 5-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి ఉదయం 7-51 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: పూర్వఫల్గుణి పగలు 3-24 వరకు. వర్జ్యం: రాత్రి 11-33 నుంచి రాత్రి 1-22 వరకు. రాహుకాలం: ఉదయం 7-40 నుంచి ఉదయం 9-06 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-22 నుంచి పగలు 1-08 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-41 నుంచి పగలు 3-27 వరకు. అమృతకాలం: ఉదయం 8-11 నుంచి ఉదయం 9-59 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




హైదరాబాద్‌లోని ఓరియన్ విల్లాస్ వద్ద సెర్చ్ వారెంట్ లేకుండా రాజ్ పాకాల ఇంటి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న పోలీసులను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



బంజారాహిల్స్‌లోని తన నివాసం వద్ద ఆదివారం విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్; చిత్రంలో మాజీమంత్రులు మహమూద్ అలీ, పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, బండారు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, దాసోజు శ్రవణ్, మేడే రాజీవ్‌సాగర్, నాగేశ్, వాసుదేవరెడ్డి తదితరులు

# రేవంత్ సర్కార్ డైవర్షన్ కుట్ర

## ప్రజాగ్రహంతో దడ.. పోలీసు డ్రామాకు జన్వాడ

గత పది నెలలుగా రాష్ట్రంలో రోజుకో ధర్నా. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు, గురుకులాల్లో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం అభ్యర్థులు, ఏక్ పోలీస్ విధానం కోసం బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు, ఏఈవోలు, ఉద్యోగులు.. హైడ్రా, మూసీ భయంతో నిరుపేదలు, గ్రూప్ 1 అభ్యర్థులు, ట్రిపుల్‌ఆర్ భూ నిర్వాసితులు, రుణమాఫీ, రైతు భరోసా కోసం రైతులు, గ్యారెంటీల అమలు కోసం నిరుపేదలు.. ఇలా ఒకటి కాదు రెండు కాదు.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతున్నారు.

ఇలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయాలి? బాధితులకు ఊరట కలిగించాలి. ఆర్తులకు ఆసరాగా నిలవాలి. కానీ, కాంగ్రెస్ సర్కారుకు ఆ వివేకమేమీ లేదు. రాష్ట్రాన్ని సమస్యల వలయం నుంచి బయటపడేసే విద్య దానికి తెలియదు. దానికి తెలిసిందల్లా ఒక్కటే డైవర్షన్ డ్రామా. తీవ్రమైన సమస్య తలెత్తినప్పుడల్లా ఏదో ఒక పన్నాగం పన్ని ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేసే రేవంత్ సర్కార్ మళ్లీ అదే పనిచేసింది. పోలీసు యూనిఫామ్‌లో ఉండి రోడ్డుకెక్కిన బెటాలియన్ కానిస్టేబుళ్లతో పాటు, డీఏలు రాక ఆగ్రహంతో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు, ఆవేదనలో ఉన్న అన్నదాతలు, రిజర్వేషన్ల పెంపు కోసం ఎలుగెత్తుతున్న బీసీలు, తదితర సబ్బండ వర్గాల వ్యతిరేకతను మసిపూసి మారేడు కాయ చేసేందుకు రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసుకున్నది. కొన్ని రోజులైనా ప్రజల దృష్టిని మళ్లించకపోతామా? అన్న ధీమాతో కేసీఆర్ కుటుంబానికి డ్రగ్స్ మరకలు అంటించే నీచానికి దిగింది.

వైఫల్యాలను ఎత్తిచూపుతూ, ప్రజల పక్షాన పోరాడుతున్న కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక, ఆయన బంధువు ఇంట్లో ఫ్యామిలీ దావత్ చేసుకుంటే దానికీ మరకలంటించేందుకు విఫలయత్నం చేసింది. ఇది పకడ్బందీ కుట్ర అనడానికి స్పష్టమైన ఆధారాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో త్వరలో రాజకీయ బాంబు పేలబోతున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పిన 48 గంటల్లోనే ఈ ఘటన జరిగింది. మరోవైపు కాంగ్రెస్‌కు అనుగుణంగా పనిచేసే ఒక మీడియా హ్యాండిల్.. ఈ సోదాలు, దాని పర్యవసానాలను కొన్ని గంటలముందే పూసగుచ్చినట్టు చెప్పింది.

### నేను చెప్పని మాటలు ఎఫ్ఐఆర్‌లో రాశారు



- పోలీసుల ఆరోపణలతో మాకు తీరని అన్యాయం
- మచ్చలేని చరిత్ర నాది.. ఎటువంటి తప్పూ చేయలేదు
- నా ప్రతిష్ఠను మంటగలిపే యత్నం: విజయ్ మద్దూరి

› 2



### జన్వాడ ఇంటిలో డ్రగ్స్ ఏవీ దొరకలేదు › 2

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత స్పష్టీకరణ

- కొన్ని మద్యంబాటిళ్లే దొరికాయి: ఎక్సైజ్ జేసీ ఖురేషీ
- అనుమతి లేనందునే కేసులు: ఈడీ కమలాసనరెడ్డి
- నాన్‌డ్యూటీ ఫారిన్ లిక్కర్ లభ్యం: డీసీ దశరథ్

- రాజ్‌పాకాల ఇంటిపై ఎక్సైజ్ పోలీసుల దాడి
- దాదాపు 21 గంటలపాటు సాగిన సోదాలు
- మహిళలు, పిల్లలున్న దావత్‌కు రేవ్‌పార్టీ ముద్ర
- దావత్‌లో ఉన్న వారందరికీ డ్రగ్ టెస్టులు
- అర్ధరాత్రి వరకూ కొనసాగిన తనిఖీలు
- డ్రగ్స్ దొరికాయంటూ మీడియా హడావుడి
- బిగ్‌బాస్ ఆదేశాలతో మారిన పరిణామాలు

### కుట్రలకు బెదరం పోరాటం ఆపం: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 27(నమస్తే తెలంగాణ): చేసిన వాగ్దానాలు నెరవేర్చలేక ప్రజల పక్షాన పోరాడుతున్న తమను వేధిస్తూ అక్రమ కేసులు బనాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక అలాంటి తప్పుడు మార్గాలను అనుసరిస్తున్నారని ఆయన విమర్శించారు. గృహ ప్రవేశం దావత్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరిస్తూ అసత్య ప్రచారంతో పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. ధైర్యముంటే శాసనసభ ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. చావుకు › 2వ పేజీలో



### దృష్టి మళ్లించేందుకే డ్రగ్స్ డ్రామా

- సోషల్ మీడియాలో దుష్ప్రచారం దుర్మార్గం
- కేటీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర: హరీశ్‌రావు
- హామీల అమలు చేతకాక నిందలు: సిరికొండ
- వారెంట్ లేకుండా సోదాలా?: జగదీశ్‌రెడ్డి
- దావత్ చట్ట వ్యతిరేకమా?: తలసాని శ్రీనివాస్
- దాడుల వెనక సర్కారీ పెద్దలు: సబితా ఇంద్రారెడ్డి
- కక్షల సంస్కృతి తేవద్దు: శ్రీనివాస్ గౌడ్
- కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు: మాధవరం
- తప్పుడు కేసులతో భయపడేవారులేరు: పల్లా
- రేవంత్‌కు కేటీఆర్ ఫోబియా: డాక్టర్ సంజయ్
- కేటీఆర్‌ను ప్రజలే రక్షించుకుంటారు: జీవన్‌రెడ్డి
- 300 మంది పోలీసులతో దాడులు: దాసోజు
- ప్రతిపక్షాల గొంతు నొక్కేసే కుట్ర: ఎర్రోళ్ల › 2




కానిస్టేబుళ్ల సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ బెటాలియన్ ఎదుట పోలీసు కుటుంబాల కొవ్వొత్తుల ర్యాలీ

# హైదరాబాద్‌లో 163 సెక్షన్ విధింపు

## ఐదుగురికి మించి గుమికూడవద్దు

### సభలు, సమావేశాలు, నిరసనలపై నిషేధం

- నేడు కానిస్టేబుళ్ల సచివాలయ ముట్టడి
- బెటాలియన్ పోలీసుల నిరసన తీవ్రం
- సర్కారుపై పోరుకు హోంగార్డులు సై!

హైదరాబాద్, అక్టోబర్ 27(నమస్తే తెలంగాణ): ఏక్ పోలీస్ విధానం అమలు కోసం కుటుంబసభ్యులతో కలిసి బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళన ఉధృతమైంది. యూనిఫాంలతో వచ్చి సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో బెటాలియన్ కానిస్టేబుళ్లను భయభ్రాంతులకు గురిచేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి చర్యలు చేపట్టింది. ఆర్టికల్ 311 ప్రకారం ఆదివారం 10 మంది కానిస్టేబుళ్లను విధుల నుంచి పూర్తిగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు హైదరాబాద్ నగరంలో ఆంక్షలు విధించింది. హైదరాబాద్‌లో 24గంటల పాటు భారతీయ న్యాయ సురక్ష సంహిత 2023 సెక్షన్ 163 అమలు చేయనున్నట్టు నగర పోలీస్ కమిషనర్ ప్రకటించారు. 27వ తేదీ సాయంత్రం 6గంటల › 12వ పేజీలో

### 10 మంది పోలీసులు డిస్మిస్

బెటాలియన్ పోలీసులపై సర్కారు ఉక్కుపాదం

ఆర్టికల్ 311(2)(బీ) ప్రకారం చర్యలు తీసుకున్నట్టు వెల్లడి › 12





